అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

మాట్లాడుతున్న ఎంపీపీ గోసు మధు

కొణిజర్ల, జూన్ 18 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజానికానికి అందేలా పనిచేయాలని ఎంపీపీ గోసు మధు విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై తూతూ మంత్రంగా ముగించారు. మండలంలో ఉచిత విద్యుత్ లబ్ధి కలగడం లేదని పలువురు సభ దృష్టికి తీసుకురాగా ఈ విషయంపై మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఆన్‌లైన్ కానటువంటి లబ్ధిదారుల కనెక్షన్లను ఆన్‌లైన్ చేస్తున్నట్లు ఎంపీడీవో రోజా రాణి తెలిపారు. వివిధ శాఖల అధికారులు వారి నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తఫాజుల్‌హుస్సేన్, ఏవో బాలాజీ, వివిధ శాఖల అధికారులు, పలుపంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల తహసీల్దార్ బదిలీ

కొణిజర్ల, జూన్ 18 : కొణిజర్ల తహసీల్దార్ తఫజల్ హుస్సేన్ మంగళవారం బదిలీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన వరంగల్ జిల్లా నుంచి కొణిజర్లకు వచ్చారు. ఆయన ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా నియమించారు. ఆయన స్థానంలో ఖమ్మం కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆర్.రాంబాబును కొణిజర్ల తహసీల్దార్‌గా నియమించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఎస్‌బీఐటీ విద్యార్థి సత్తా

విద్యార్థిని అభినందిస్తున్న చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 18: తెలంగాణ రాష్ట్ర బెంచ్‌ప్రెస్ చాంపియన్‌షిప్ పోటీలో నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలకు చెందిన విద్యార్థి కె.అఖిల్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ కేటగిరిలో ఈ పోటీలు నిర్వహించగా.. ఓపెన్ కేటగిరిలో సత్తా చాటినట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో కూడా 66 కేజీల కేటగిరిలో బహుమతి పొందినట్లు తెలిపారు. మంగళవారం కళాశాలలో విద్యార్థిని కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్, అకడమిక్ డైరెక్టర్స్, అధ్యాపకులు అభినందించారు.

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

వైరాటౌన్, జూన్ 18 : ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో బుధ, గురువారాల్లో నిర్వహించే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు తెలిపారు.

మిషన్ భగీరథ సర్వే..

అశ్వారావుపేట టౌన్, జూన్ 18: గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న కుళాయి కనెక్షన్ల సర్వే మండలంలో కొనసాగుతున్నది. మంగళవారం మేజర్‌పంచాయతీలో అధికారులు, ఈవో గజవెల్లి హరికృష్ణ సర్వేను పరిశీలించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాదావత్ సుధాకర్,** S/o : రంగా, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం. 5-5-265/హెచ్/1, సంభాని నగర్, ఖమ్మం నగర్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, తిరుమలాయపాలెం మండలం, పొత్లపాడు రెవిన్యూ గ్రామ మిం.లే., గోల్‌తండ గ్రామకంఠం లోని గోల్‌తండ గ్రామ పంచాయితీ పరిధిలోని ఇ.నెం. 3-89/1 With Assessment No: 357 స్థల విస్తీర్ణం చ॥గ॥ 150-87 = 132-83 చ॥మీ॥లలో నిర్మించబడిన R.C.C. Roof House (Including Toilets) Plinth Area 340-60 చ॥అ॥ G.I. Sheet Roof House Plinth Area : 222-63 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 2060/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** బాణోతు రామ గారి ఇల్లు, **పడమర :** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** బాణోతు హట్యా గారి ఇల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

కారేపల్లి, జూన్ 18: జాతీయ ఉపాధిహామీ పథకంలో మేట్లుగా పనిచేస్తున్న తమకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో సురేందర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ప్రతిరోజు పని ప్రదేశాలకు వెళ్లి కూలీల హాజరు, పని కొలతలకు సహకారం వంటి అనేక పనులు నిర్వహిస్తున్నామన్నారు. రెండేళ్లుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేట్లు భుక్యా లక్ష్మణ్, గుగులోతు దేవేందర్, తేజావత్ సురేశ్, గుగులోతు రాందాస్, ప్రసాద్, బానోత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ ఇమామ్ సాహెబ్,** S/o : (లేటు) బికార్ సాహెబ్, **వయస్సు** : 35 సం॥లు, **వృత్తి :** శ్రామికుడు, **నివాసం :** గోపాలపురం గ్రామము, ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం పట్టణ మున్సిపల్ ఏరియాలో శక్రవరపుపేట నందు గల మున్సిపల్ ఇ.నెం. 8-7-46 గల యింటిని పూర్తిగా తొలగించనైనది దీనికి సంబంధించిన తూర్పు వైపు గల పార్ట్ ఆఫ్ ఖాళీ స్థలము మొత్తం విస్తీర్ణము. 78-14 చ॥గ॥ = 65-33 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 6425/2006** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** అహ్మద్ గారి యిల్లు మరియు దర్గా, **పడమర :** యిదే రోజున షేక్ జాన్‌బీ కి సంక్రమింపజేసిన స్థలము, **ఉత్తరం :** మున్సిపల్ గల్లీ, **దక్షిణం :** యితరుల యిల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జర్పుల బుజ్జి,** W/o : వెంకన్న, **వయస్సు :** 42 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** సంధ్యతండ గ్రామము, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, కూసుమంచి మండలము, గైగోళ్ళపల్లి గ్రామ రెవిన్యూ, చంద్యతండ గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 3-16 (With Assessment No. 373) యొక్క స్థల విస్తీర్ణం. 191.07 చ॥గ॥ = 159.76 చ॥మీ॥లలో నిర్మించబడిన R.C.C. Roof House నిర్మాణ వైశాల్యం. 296.60 చ॥అ॥ మరియు A.C. Sheet Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం. 414.24 చ॥అ॥ అందలి విద్యుత్తు సమస్త ఫిట్టింగ్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 1628/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** GP. C.C. Road, **పడమర :** భూక్య మాన్‌సింగ్ గారి గృహము, **ఉత్తరం :** జర్పుల రామచంద్రు గారి గృహము, **దక్షిణం :** భూక్య మాన్‌సింగ్ గారి ఖాళీ స్థలం.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **MOHAMMED MOKARAM JAVEED,** S/o. MOHAMMAD MADHAR BAKASH CHANGED MY NAME AS **MOHAMMED MUKARAM JAVEED,** S/o. MOHAMMAD MADHAR BAKASH R/o. H.No. 4-45/1A, Laxmidevipalll, Bhadradri Kothagudem Dist-507101. For all purpose.
KMM

★I, **GOUSIA SULTANA,** W/o. MOHAMMAD MADHAR BAKASH CHANGED MY NAME AS **ROKHSANA BEGUM,** W/o. MOHAMMAD MADHAR BAKASH, R/o. H.No. 4-45/1A, Palakendram, Kothagudem Colls, Kothagudem, Bhadradri Kothagudem Dist- 507101. For all purpose.
KMM

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

మామిళ్లగూడెం, జూన్ 18 : కుటుంబ కలహాల నేపథ్యంలో రెండో భార్యను హత్య చేసిన భర్తను ఖమ్మం రెండో పట్టణ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని వికలాంగుల కాలనీకి చెందిన గ్రామీణ వైద్యుడు(ఆర్‌ఎంపీ) బుర్రా మల్లయ్య తన రెండో భార్య కళావతి(32)ని మెడకు టవల్ బిగించి చంపిన విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై మృతురాలు తల్లి నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు సోమవారం హత్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ మేరకు మల్లయ్యను అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు సీఐ వివరించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మృతిచెందిన యువకుడు లావుడ్య ప్రకాశ్

కారేపల్లి, జూన్ 18 : ఇటీవల పురుగుమందు తాగిన యువకుడు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. మండలంలోని మేకలతండాకు చెందిన లావుడ్యా ప్రకాశ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని తండ్రి ఈరన్న పదేళ్లుగా జైలు జీవనం గడుపుతున్నాడు. ఇటీవలే చెల్లి పెళ్లి చేశాడు. చిన్నతనంలో కుటుంబ భారం మీద పడడంతో మనస్థాపం చెంది మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో 20 రోజుల క్రితం పురుగుమందు తాగగా గమనించిన కుటుంబసభ్యులు అతనిని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి ప్రకాశ్ మృతిచెందాడు.

కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

నేడు తల్లాడలో రాష్ట్ర సదస్సు

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరాటౌన్, జూన్ 18 : కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసేందుకు బుధవారం తల్లాడలోని వాసిని కల్యాణ మండపంలో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన కౌలు రైతులు సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కౌలు రైతులకు భరోసా, గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పట్టాదారు కలిగిన రైతులతో ఎలాంటి సంబంధం లేకుండా కౌలు రైతులకు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి నేడు భూమి యాజమాన్యం నుంచి బాండ్ అఫ్టవిట్ ఉంటేనే కౌలు రైతులకు భరోసా ఇస్తామని మాట మార్చడం మోసపూరిత చర్య అన్నారు. కౌలు రైతుల రాష్ట్ర సదస్సుకు వందలాది మంది వందలాది మంది కౌలు రైతులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, వేల్పుల మైకేల్ పాల్గొన్నారు.

పేదలకు పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కల్లూరులో కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి, జూన్18 : సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం కల్లూరు రైతువేదికలో మండలానికి చెందిన 52 మంది కల్యాణలక్ష్మీ లబ్ధిదారులకు సుమారు రూ.52 లక్షలు విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అలాగే తల్లాడ మండలంలోని రైతువేదికలో 25 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు పులి సాంబశివుడు, రవికుమార్, ఎస్సై షాకీర్, ఎండీవో చంద్రమౌళి, అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదలకు ఆసరా కల్యాణలక్ష్మీ

సత్తుపల్లిటౌన్, జూన్ 18 : పేదింట్లో వివాహమైన యువతుల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మీ ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 96మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగలక్ష్మీ, సలీమాఖాతూన్, గ్రాండ్ మౌలాలి, తహసీల్దార్ యోగేశ్వరరావు, నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, ఉడతనేని అప్పారావు, చల్లారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నేత శ్రీనివాస్

కారేపల్లి, జూన్ 18 : జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే 3వ రాష్ట్ర మహాసభలలో కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని ఆ సంఘం కారేపల్లి మండల కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, వివిధ అంశాలపై తీర్మానాలు జరిపారు. కార్యక్రమంలో కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏలూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస్, ముక్కా వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్‌కుమార్, జంగా నరేశ్, కేతిమళ్ల సురేశ్, బాణోత్ బాలునాయక్, నాగేశ్వరరావు, అశోక్, ఆదెర్ల నాగరాజు, సతీశ్ పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభను జయప్రదం చేయండి

మహాసభ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైరాటౌన్, జూన్ 18 : ఈ నెల 23న ఆదివారం ఉదయం 10గంటలకు వైరా విక్రమ్ భవన్‌లో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ వైరా ఏరియా కార్యదర్శి యలదండి బాబు పిలుపునిచ్చారు. మంగళవారం వైరాలో మోటార్స్ వర్కర్స్ కార్మికులతో కలిసి కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడం వలన శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య, షేక్ నాగుల్‌మీరా, జె.రవి, రాజేశ్, రమేశ్, రాజు, ప్రసాద్, హరికృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిర్లక్ష్యంతోనే నీట్ పేపర్ లీకేజీ

ఇల్లెందు రూరల్, జూన్ 18: కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే నీట్ పేపర్ లీకేజీ జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బయ్యా అభిమన్యు ఆరోపించారు. మంగళవారం ఈ మేరకు ఆయన విలేకర్లతో మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశంలో వైద్య విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఉన్నత స్థాయి విచారణ జరిపించి లీకేజీ వెనుక ఎవరున్నా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాలికను కిడ్నాప్, హత్య చేసిన వారిని శిక్షించాలి

చుంచుపల్లి, జూన్ 18: బాలికను కిడ్నాప్ చేసి హత్య చేసి కిరాతకులను కఠినంగా శిక్షించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవినాయక్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో నివాసం ఉంటున్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన 12 సంవత్సరాల చిన్నారి జూన్ 7న అదృశ్యమైందని, ఆ బాలిక కొద్ది రోజుల తర్వాత చెత్త కుప్పలో శవమై కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది దుండగులు చిన్నారిని కిడ్నాప్ చేసి లైంగికదాడి చేసి హత్య చేశారని, పోలీసుల నిర్లక్ష్యం వల్లనే దుండగులు తప్పించుకొని తిరుగుతున్నారని, వెంటనే వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు.

'రైతునేస్తం'తో రైతులకు అవగాహన

ములకలపల్లి, జూన్ 18: ప్రభుత్వం 'రైతునేస్తం' కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ అన్నారు. మంగళవారం ములకలపల్లి రైతువేదికలో జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఏడీఏ అబ్జల్ బేగం, ఏవో, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

వాన దేవుడు కరుణించాలి.. పంటలను కాపాడాలి..

ఎర్రగడ్డలో బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న చిన్నారులు, మహిళలు

తిరుమలాయపాలెం, జూన్ 18: మండలంలో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతుండడంతో వరుణుడి రాక కోసం గ్రామస్తులు గ్రామ దేవతలకు పూజలు చేస్తున్నారు. వానదేవుడు కరుణించాలని, పంటలను రక్షించాలని వేడుకుంటున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో కొందరు మహిళలు, చిన్నారులు కలిసి గ్రామసెంటర్లోని బొడ్రాయికి, ముత్యాలమ్మతల్లికి మంగళవారం జలాభిషేకం చేశారు. పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు.

'వేగినాటి ఆశయసాధనకు కళాకారులు కదలాలి'


వేగినాటి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా నాట్యమండలి కళాకారులు

ఖమ్మం రూరల్, జూన్ 18: ప్రజానాట్యమండలి సీనియర్ నాయకుడు, అమరజీవి వేగినాటి వెంకటేశ్వర్లు ఆశయ సాధన కోసం కళాకారులందరూ కదిలిరావాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో మంగళవారం జరిగిన వేగినాటి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనేక సామాజిక రుగ్మతలపై వేగినాటి వెంకటేశ్వర్లు తనదైన శైలిలో పోరాటం చేశారని, తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని గుర్తుచేశారు. అనంతరం వేగినాటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నందిగామ కృష్ణ, చెరకుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీతేజకు 'కాంస్య'పతకం

భద్రాచలం/కరకగూడెం, జూన్18: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలో భద్రాచలం గిరిజన గురుకులంలో హెచ్‌ఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టీ శ్రీతేజ సత్తా చాటి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో 19వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ చాంఫియన్ షిప్ పోటీలు ఈ నెల 15,16,17 తేదీల్లో జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం మారుమూల గ్రామం కొత్తగూడేనికి చెందిన తోలెం వెంకటేశ్వర్లు-మల్లేశ్వరి దంపతుల కుమారై తోలెం శ్రీతేజ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడం విశేషం. తమ కళాశాలకు చెందిన శ్రీతేజ జాతీయ స్థాయిలో రాణించడం పట్ల గిరిజన గురుకులాల సెక్రటరీ కే సీతా మహాలక్ష్మి, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయాధికారి తుమికి వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

ఆదర్శ్‌సురభి సేవలు మరువలేనివి

మున్సిపల్ కమిషనర్ వీడ్కోలు సభలో వక్తలు

కమిషనర్ ఆదర్శ్ సురభిని సన్మానిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

ఖమ్మం, జూన్ 18: ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పరిపాలన ఇలా అన్నింటిలోనూ ఆదర్శ్‌సురభి తన ముద్రను వేశారని, ఆయన సేవలు మరువలేనివని మేయర్ పునుకొల్లు నీరజ, ఎస్‌ఈ రంజిత్‌కుమార్, ఎంఈ కృష్ణాలాల్, ఏఎంసీ సంపత్‌కుమార్ కొనియాడారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసి ఉద్యోగోన్నతిపై వనపర్తి జిల్లా కలెక్టర్‌గా వెళ్తున్న ఆదర్శ్‌సురభిని మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్లు వేయించడం, వరదల సమయంలో ముంపు బాధితులను కాపాడడం, కేఎంసీకి ఆదాయాన్ని సమకూర్చడం, నగర సుందరీకరణ, పార్కుల నిర్మాణంలో తన కృషిని అభినందించారు. జిల్లా కలెక్టర్ హోదాలో ఖమ్మంకు మరోసారి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, మలీదు జగన్, మగ్బూల్, ఖమ్మంఅర్బన్ తహసీల్దార్ స్వామి, అకౌంట్స్ ఆఫీసర్ శివలింగం, ఆర్వో జి.శ్రీనివాస్, డీఈలు ధరణి, మాధవి, నవ్య జ్యోతి, ఏసీపీ వసుంధర, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య అధ్యక్ష పదవికి నామినేషన్

నామినేషన్ దాఖలు చేస్తున్న ఉపేందర్

ఖమ్మం, జూన్ 18: జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి బరిలో పెనుగొండ ఉపేందర్ నిలిచారు. మంగళవారం ఆయన సంఘం జిల్లా అధ్యక్షుడి పోటీకి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కందిబండ నర్సింహారావు, పెనుగొండ శ్రీనివాస్, వంశీ, మోహన్‌రావు, కృష్ణ, గణేశ్, రవి, లక్ష్మణ్, హరీశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ

అంగన్‌వాడీ కేంద్రానికి వస్తువులు వితరణ చేస్తున్న దాతలు

ఖమ్మం వ్యవసాయం, జూన్ 18: ఖమ్మం నగరంలోని నిజాంపేట సెక్టార్ పరిధి మేదరిబజార్-1 అంగన్‌వాడీ కేంద్రానికి మంగళవారం కుర్చీలు, కూలర్ వితరణ చేశారు. కార్యక్రమానికి ఖమ్మం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కవిత, సెక్టార్ పర్యవేక్షకురాలు శ్రీలక్ష్మితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు వారివంతుగా కేంద్రానికి అవసరమైన వస్తువులు వితరణ చేయడం సంతోషదాయకమన్నారు. కేంద్రాల బలోపేతం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కేంద్రాల్లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ మేడా సునీత, హెల్పర్, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై శిక్షణ

సీడీపీవో దయామణి

కారేపల్లి, జూన్ 18 : నూతన విద్యావిధానంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో సవరించిన ప్రీ స్కూల్ పాఠ్యాంశాల బోధనపై అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రీ స్కూల్ పాఠ్యాంశాలపై ఇప్పటికే జిల్లా స్థాయిలో సూపర్‌వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలోని అంగన్‌వాడీలకు 8 అంశాలలో మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు దయామణి తెలిపారు.

రేపు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి అవినాష్

సత్తుపల్లిటౌన్, జూన్ 18: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారి నాగేశ్వరరావు అధ్యక్షతన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సమావేశంలో గంగారం ప్రాథమిక వైద్యశాల వైద్యులు అవినాష్ మాట్లాడుతూ.. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్‌బెండాజోల్ మాత్రలు వేస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరుణ దేవా కరుణించవా..!

ఎండిపోతున్న వరి దుక్కులు

పెనుబల్లి, జూన్ 17: ఈఏడాది సాగు ప్రారంభంలో అక్కడక్కడా చిరుజల్లులు కురవడం, ప్రతిరోజూ సాయంత్రం వేళలో మబ్బులు కమ్మి ఉరుములు మెరుపులు రావడంతో వర్షాలు అధికంగా కురుస్తాయ నే నమ్మకంతో రైతులు కరివెద సాగు పద్ధతిలో వడ్లు చల్లారు. మృగశిరకార్తె పూర్తికావస్తున్నా వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.